ఏసీఈ కళాశాల
ప్రొఫెసర్ గణేశ్ చక్రవర్తికి డాక్టరేట్



ఘట్‌కేసర్: అంకుషాపూర్ ఏసీఈ (ఏస్) ఇంజినీరింగ్ కళాశాల మేనేజ్‌మెంట్ అధ్యాపకుడు టి గణేశ్ చక్రవర్తికి రాయలసీమ విశ్వవిశ్వలయం గౌరవ డాక్టరేట్ లభించింది. రాయలసీమ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ నాగరాజు పర్యవేక్షణలో '' మహిళ సాధికారత స్వయం సహాయక బందాలపై ప్రభావం అంత్యోదయ మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం లిమిటెడ్ తెలంగాణ, సూర్యాపేట్ జిల్లా '' అనే అంశంపై పరిశోధనకు గాను ఆయనకు రాయలసీమ విశ్వవిద్యాలయం డాక్టరేట్ అందజేసింది. ఈ సందర్భంగా ఏసీఈ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీఎల్ రాజు, కార్యదర్శి పద్మావతి, విభాగాధిపతి బాలశేఖర్, అధ్యాపక బందం ఆయనను అభినందించారు.

విద్యార్థులకు అభినందనలు

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో ఉత్తీర్ణత సాధిండంతో బుధవారం ఉపాధ్యాయులు సన్మానించారు. పది ఫలితాల్లో పాఠశాల 92 శాతం ఉత్తీర్ణత సాధించగా విద్యార్థి ఉదయ్ సాయి 9.2 పలువురు విద్యార్థులు 9.0 జీపీఏ ఫలితాలు రావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగాచారి వారిని సన్మానించి అభినందించారు.

వాల్‌పోస్టర్ విడుదల



వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఆలయ చైర్మన్ తదితరులు

కీసర: భక్తుల కొంగు బంగారంగా పేరొందిన శ్రీ చీర్యాల లక్ష్మీనృసింహ్మస్వామి దేవస్థానంలో షోడశ(16వ) వార్షిక బ్రహోత్సవాలను ఈనెల 3నుంచి 6వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ, ధర్మకర్త శ్రీహరిగౌడ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం బ్రహోత్సవాలకు సంబందించిన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు.

గొర్రె పొట్టేళ్ల పందేళ్ల నిర్వాహకుల అరెస్ట్

శామీర్‌పేట్: గొర్రె పొట్టేళ్ల పందేళ్ల స్థావరంపై ఎస్ఓటీ పోలీసులు బుధవారం దాడులు నిర్వహించి అరెస్ట్ చేశారు. వివరాలు ఇలా..శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధి, తూంకుంట మున్సిపాలిటీలో కొందరు వ్యక్తులు గొర్రె పొట్టేళ్ల పందేళ్లను నిర్వహిస్తున్నారన్న సమాచారంతో మేడ్చల్ ఎస్ఓటీ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 2 గొర్రె పొట్టేళ్లు, 2 ఆటోలతో పాటు రూ. 27 నగదు, 8 మందిని అరెస్ట్ చేసి శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం మత్తులో కారు నడిపిన డ్రైవర్

శామీర్‌పేటలోని ఇంట్లోకి దూసుకెళ్లిన కారు



శామీర్‌పేట్: శామీర్‌పేటలోని ఓ ఇంట్లోకి కారు దూసుకెళ్లిన ఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..కారు డ్రైవర్ మద్యం మత్తులో అతివేగంగా నడుపుతూ శామీర్‌పేట గ్రామంలోని గుల్లా నబీ అజ్గర్ హెస్సేన్ ఖాన్ ఇంట్లోకి దూరింది. సమాచారం అందుకున్న శామీర్‌పేట పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని వైద్యపరీక్షల నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

కీసర: కీసర పోలీస్‌స్టేషన్ పరిధిలోని భోగారం గ్రామంలో పేకాట స్థావరంపై దాడి చేసిన పోలీసులు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని, వారి నుంచి రూ. 32 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. కీసర సీఐ వెంకటయ్య కథనం మేరకు బుధవారం మధ్యాహ్నం భోగారం గ్రామంలో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందడంతో ఎస్ఐ మధు, పోలీస్ సిబ్బందితో కలిసి దాడి చేసి ఐదురుగు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మరో ముగ్గురు పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. వారి నుంచి పేక ముక్కలు ,రెండు కార్లు, మూడు బైకులు, ఐదు సెల్‌ఫోన్లు, రూ 30 వేల నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మేడ్చల్‌రూరల్: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన మేడ్చల్ పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పట్టణంలోని సాయిబాబా గుడి సమీపంలో ఉండే యాదయ్య(47) బుధవారం ఉదయం శ్వేత క్లీనిక్ సమీపంలో 44 జాతీయ రహదారిపై నడచుకుంటూ వెళ్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలపాలైన యాదయ్యను చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఫోర్జరీ కేసులో ఇద్దరి రిమాండ్

మల్లాపూర్: ఓ ప్లాట్‌ను ఫోర్జరీ చేసి విక్రయించిన కేసులో నాచారం పోలీసులు బుధవారం ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నాచారం ఇన్‌స్పెక్టర్ నందీశ్వర్‌రెడ్డి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మల్లాపూర్‌లోని దత్తాత్రేయనగర్ కాలనీ సర్వే నెంబర్ 53,55,99లో సేవియోడి సౌజా తల్లిదండ్రుల పేరున 500 గజాల ఖాళీ స్థలం ఉంది. భూ యజమానులు బెంగళూర్‌లో ఉంటున్నారు. దీనిని అవకాశంగా తీసుకున్న మల్లాపూర్ గ్రీన్ హీల్స్ కాలనీకి చెందిన సుర్వి శ్రీనివాస్‌గౌడ్, శామీర్‌పేట్ తుంకుంటకు చెందిన గూడురు ప్రవీణ్‌రెడ్డి మరికొందరితో కలిసి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించారు. ప్లాట్ యాజమనులు చని పోయినట్లు నకిలీడెత్ సర్టిఫికెట్ రూపొందించి 2003లో కాప్రా ఎమ్మార్వో ఆఫీసులో సుర్వి శ్రీనివాస్ గౌడ్ రెండు సెల్ డీడీలను తయారు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. ప్లాట్లను ఎక్కువ ధరకు వేరే వ్యక్తులకు అమ్మేశారు. యజమానుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన నాచారం పోలీసులు నిందితులు సుర్వి శ్రీనివాస్‌గౌడ్, గూడురు ప్రవీణ్‌రెడ్డిలను బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

గోధుమకుంట గ్రామంలో..



కీసరలో..



ఘనంగా మేడే వేడుకలు

కీసర: నాగారం,దమ్మాయిగూడ మున్సిపాలిటీల తోపాటు, మండల పరిధిలోని గ్రామాల్లో బుధవారం మేడే ఉత్సవాలను కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయాలతో పాటు, నాగారం, దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయాల వద్ద మేడే సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. నాగారంలో మున్సిపల్ చైర్మన్ కౌకుట్లచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. కీసరలో భవన నిర్మాణ కార్మికసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే ఉత్సవాల్లో మాజీ ఎంపీటీసీసభ్యుడు బెలిదే రమేష్‌గుప్తా, పాల్గొన్నారు. గోధుమకుంట గ్రామంలో నిర్వహించిన మేడే ఉత్సవాల్లో మాజీ సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీసభ్యుడు మంచాల పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

శామీర్‌పేట్‌లో...

మే డే సందర్భంగా బుధవారం మూడుచింతలపల్లి మండలం, ఉద్దమర్రి గ్రామంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీరాములు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఎంసీ పల్లి మండల అధ్యక్షుడు పోచయ్య, ఉపాధ్యక్షుడు బలరాం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు భిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి చంద్రయ్య, సభ్యులు పరుశరాం, శ్రీనివాస్, కిష్టయ్య, శ్రీనివాస్, పలవురు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సన్మానం



కార్మికులను సన్మానిస్తున్న మునిసిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి

పోచారం: మేడే సందర్భంగా మునిసిపల్ చైర్మన్ కొండల్‌రెడ్డి మున్సిపల్ కార్మికులను సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. కార్మికులు తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సాయిరెడ్డి, హరిప్రసాదరావు, బీఆర్ఎస్ నాయకులు నల్లవెల్లి శేఖర్, సామల బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఉద్దమర్రిలో జెండా ఎగురవేస్తున్న భవన నిర్మాణ కార్మికులు



నాగారంలో కార్మికులకు భోజనం వడ్డిస్తున్న మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి తదితరులు

దేశాభివృద్ధికి కార్మికులు కీలకం..

ఘట్‌కేసర్: ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. భవన నిర్మాణం, పారిశుద్ధ్య కార్మికులు సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘట్‌కేసర్, అవుషాపూర్‌లో మున్సిపల్ చైర్ పర్సన్ పావనీజంగయ్య, ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొండల్‌రెడ్డి, యాదయ్య, జయచంద్ర, ఈశ్వర్, సబిత, మాజీ సర్పంచ్ కావేరి మశ్చేందర్‌రెడ్డి కార్మికుల దినోత్సవం జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశాభివృద్ధికి కార్మికులు కీలకమన్నారు. టీయూసీ నాయకులు జయచంద్ర, ఈశ్వర్, పంచాయతీ, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో చైర్ పర్సన్ పావనీజంగయ్య



అవుషాపూర్ కార్మిక భవన్‌లో ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, కొండల్‌రెడ్డి



జవహర్‌నగర్‌లో జెండా ఎగురవేస్తున్న శంకర్

అవకాశమివ్వండి.. ప్రజాపాలన అందిస్తా

మల్కాజిగిరి స్వతంత్ర ఎంపీ అభ్యర్థి వైష్ణవి ప్రసాద్

నాగోలు: మల్కాజిగిరి పార్లమెంట్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాని, ప్రజల మనిషిగా, నిత్యం ప్రజల మధ్యే ఉండి ప్రజాపాలన అందిస్తానని మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పెండ్యాల శేషసాయి వర ప్రసాద్ (వైష్ణవీ ప్రసాద్) అన్నారు. బుధవారం ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని కొత్తపేట, మారుతీనగర్, చైతన్యపురి, నాగోలు ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్రహ్మశ్రీ సుభాష్ పత్రిజీ ఆశీస్సులతో పిరమిడ్ పార్టీ బలపర్చిన తనను ఫ్లూట్ గుర్తుకు ఓటు వేసి మల్కాజిగిరి ఎంపీగా గెలిపించాలని కోరారు. తనను గెలిపిస్తే ప్రజలందరికీ విద్య, వైద్యం ఉచితంగా అందిచడం, ప్రతి నియోజకవర్గంలోనూ ఆదర్శ విద్యాలయాలు, ధర్మాసుపత్రులు నెలకొల్పడంతో పాలు నిత్యం ప్రజల మధ్యే ఉండి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.ప్రజల వినతుల స్వీకరణ, పరిష్కారానికి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో కార్యాలయం ఏర్పాటు చేస్తానని తెలిపారు. సరికొత్త పరిశ్రమల స్థాపనకు రూపకల్పన, యువతకు ఉపాధి అవకాశాలు, చెరువుల సంరక్షణ, సుందరీకరణ, కబ్జాల నుంచి చెరువులను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు. జవహర్‌నగర్‌లో ఉన్న వ్యర్థాల గుట్టను తొలగించడానికి, కరిగించడానికి ప్రణాళిక అమలు చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వైష్ణవీ ప్రసాద్‌కు కాలనీవాసులు పెద్దఎత్తున సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు దడ్డు సుబ్రహ్మణ్యం, రాజేశ్వరరావు, ప్రబల విశ్వానాథం, కైలాస్ తదితరులు పాల్గొన్నారు.



కొత్తపేటలో ప్రచారం చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి వైష్ణవి ప్రసాద్

అందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి



ఫ్లాగ్‌మార్చ్‌లో పాల్గొన్న సీఐ వెంకటయ్య, తదితరులు

కీసర: పార్లమెంట్ ఎన్నికల్లో ఓటర్లు అందరూ ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కీసర సీఐ వెంకటయ్య అన్నారు. బుధవారం సాయంత్రం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని ఆర్‌జీకే కాలనీలో పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కీసర పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్.ఐలు మధు, రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళలు కాంగ్రెస్‌కు అండగా నిలవాలి



ఇంటింటికీ ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు,



చీర్యాల గ్రామంలో ఎన్నిల ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ ఇందిరా లక్ష్మీనారాయణ

కీసర: మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మహిళలు కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డికి అండగా నిలవాలని కీసర ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం చీర్యాల గ్రామంలో నిర్వహించిన ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండుసార్లు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్‌గా పని చేసిన సునీతా మహేందర్‌రెడ్డి ఉమ్మడి కీసర మండలంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. రూ.వంద కోట్లు వెచ్చించి మంచినీటి ట్యాంకులు, అంగన్‌వాడీ భవనాలు, పాఠశాల భవనాలను నిర్మించారన్నారు. ఎటా కీసరగుట్ట బ్రహోత్సవాలకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి విజయవంతానికి కృషి చేశారన్నారు. అందరికీ అందుబాటులో ఉండే మన ఆడపడుచు పట్నం సునీతమ్మకు ఓట్లు వేసి ఎంపీగా గెలిపించి సీఎం రేవంత్‌రెడ్డికి బహుమతిగా ఇవ్వాలన్నారు. నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ నేతలు ప్రచారం చేశారు. 6 గ్యారంటీలపై ప్రచారం చేస్తూ మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి కి ఓట్లు వేయాలని కోరారు. నాగారం మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి, దమ్మాయిగూడ అధ్యక్షుడు ముప్ప రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సామల శ్రీనివాస్‌రెడ్డి, కీసర మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కోల కృష్ణాయాదవ్, వర్కింగ్‌ప్రెసిడెంట్ రామిడి విజయ్‌రెడ్డి పీఏసిఎస్ వైస్ చైర్మన్ పన్నాల బుచ్చిరెడ్డి, శివలింగాల శ్రీనివాస్, తటాకంవెంకటేష్, బలిదేరమేష్ గుప్తా, కందాడి శివరాంరెడ్డి, మాచ్చాని జంగయ్య యాదవ్, దయానంద్‌గౌడ్, రాయిల శ్రావణ్ కుమార్‌గుప్తా, తటాకం లక్ష్మణ్, ఉమాపతి, జూపల్లి రవీందర్, మల్లేష్, ముద్దంవెంకటేష్, అశోక్, అరుందతి, ముద్దం మల్లేష్, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సునీతా మహేందర్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

కీసర: మల్కాజ్‌గిరి పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డి గురువారం ఉమ్మడి కీసర మండలంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్‌యాదవ్ తెలిపారు. ఎన్నికల ప్రచారంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్‌నేతలు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆమె పలు ప్రాంతాల్లో కార్నర్ మీటింగ్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు.

బాసురేగడి గ్రామంలో..

మేడ్చల్‌రూరల్: గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి బాసురేగడి గ్రామంలో బుధవారం కాంగ్రెస్ నాయకులు తమ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డిని గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి పాల్గొని ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ మేనిఫెస్టో వివరించి ఓట్లు అభ్యర్థించారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

పోచారం: చెయ్యి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డిని గెలిపించాలంటూ కౌన్సిలర్ బాలగోని వెంకటేశ్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రచారం చేశారు. పోచారం మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ పోచారం మున్సిపల్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, టీం రేవంతన్న మెంబర్ సింగిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు వరికుప్పల్ వెంకటేశ్, పల్లపు రమేష్, దేవేందర్, శశిమోహన్, నాగరాజు, పద్మావతి, శశికళ, సునీత, కవిత, వనజ పాల్గొన్నారు.

ఎన్నికలు పారదర్శకంగా
నిర్వహించేందుకు చర్యలు

వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాన ఎన్నికల అధికారితో గౌతమ్



సాక్షి, మేడ్చల్ జిల్లా: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు లోక్‌సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఇందులో బ్యాలెట్ పేపర్ ముద్రణ, హోం ఓటింగ్, ఓటరు స్లిప్పుల పంపిణీ, తదితర అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. జిల్లాలో ఓటరు తుది జాబితా రూపొందించామని ఈ సందర్భంగా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే వారి వివరాలు ఓటరు జాబితాలో స్పష్టంగా మార్క్ చేశామని తెలిపారు. జిల్లాలో ఓటరు గుర్తింపు కార్డులు త్వరితగతిన పంపిణీ చేస్తామన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల కోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రంను ఏర్పాటు చేశామన్నారు. హోమ్ ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేశామని గౌతమ్ తెలిపారు. మే 3 నుంచి హోమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. క్రిటికల్, అర్బన్ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్, సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్, సీ-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. లోక్‌సభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ.. పార్లమెంట్ స్థానానికి పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన అదనపు బ్యాలెట్ యూనిట్లు ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఈవీఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమిషనింగ్‌కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి అవసరమైన మేర పోస్టల్ బ్యాలెట్ పేపర్లు అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా పంపిణీ చేయాలని సూచించారు. పారదర్శకంగా హోం ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. వేసవి కాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటరు లైన్ల వద్ద నీడ కల్పించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ కలెక్టరేట్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తాం



దమ్మాయిగూడలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ ప్రణీతాగౌడ్

కీసర: మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీతా శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. బుధవారం మున్సిపల్‌పరిధిలోని వివిధ కాలనీల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి ఓట్లువేసి గెలిపించాలని కోరారు. కీసరలో బీఆర్ఎస్ నేతలు ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ అభ్యర్థి కి ఓట్లు వేయాలని కోరారు. పీఏసిఎస్ చైర్మెన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి, సునీత, ఆనబోయిన జంగయ్య ముదిరాజ్, గుర్రం శ్రీధర్, చినింగని బాల్‌రాజ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

మేడ్చల్: బీర్ఎస్ మల్కాజ్‌గిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కి ఓటు వేయాలని కోరుతూ మున్సిపాలిటీ నాయకులు అత్వెల్లి లోని పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో నాయకులు ర్యాలీ నిర్వహించి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి విష్ణుచారి, గ్రామ నాయకులు మండల ఈశ్వరయ్య, మండల రవికుమార్, కౌన్సిలర్లు కాడే మహేష్, గణేష్, నాయకులు కొప్పు నాగరాజు, వీరభద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'మోదీ మళ్లీ ప్రధాని కావడం ఖాయం'



ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీజేపీ మేడ్చల్‌జిల్లా అధ్యక్షుడు పటోళ్ల విక్రంరెడ్డి



అత్వెల్లిలో ప్రచారం చేస్తున్న బీజేపీ మహిళా నేతలు

కీసర: నరేంద్రమోదీ మూడోసారి ప్రధానమంత్రి కావడం ఖాయమని మేడ్చల్‌జిల్లా బీజేపీ అధ్యక్షుడు పటోళ్ల విక్రంరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన మండలంలోని అంకిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లో ఈటల రాజేందర్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బీజేపీ ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి పేరు కూడా ఇక్కడి ప్రజలకు తెలియదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాన్‌లోకల్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డిని బరిలోకి దింపడంతో ఈటల రాజేందర్ గెలుపు ఖాయమైందన్నారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నందున, ఇక్కడ ఎంపీగా బీజేపీ అభ్యర్థి గెలుపొందితే ప్రజలకు మేలు జరగడంతోపాటు, పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. మేడ్చల్ జిల్లా ప్రజలందరూ విజ్ఞతతో ఆలోచించి ఈసారి బీజేపీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. ఎంపీపీల ఫోరం అధ్యక్షుడు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమల్‌రెడ్డి నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ,కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, నాగారం బీజేపీ అధ్యక్షులు వేణుగోపాల్,గాలిసంపత్, బోడ శ్రీనివాసరావు, రమేష్‌గౌడ్, కోలబాల్‌రాజ్, వంగేపి బావుపురెడ్డి, బండారిశ్రీనివాస్‌రెడ్డి, నల్లవెంకట్‌రెడ్డి, చంద్రమౌళి, మెట్టు కృష్ణాయాదవ్, సత్యనారాయణ, పెద్దులు, నక్కకిషోర్, రాకేష్, జంగారెడ్డి, అక్కాల సురేష్, సూర్యశేఖర్‌రెడ్డి ,రాముచారి, నాగరాజు, కుంటోళ్ల రవి, రవీందర్‌యాదవ్, కేశవరెడ్డి, వెంకటేశ్వరరావు, రవీందర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

బీజేపీ హయాంలోనే అభివృద్ధి

మేడ్చల్: ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దిన ప్రధాని మోదీని చూసి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేయాలని మాజీ జెడ్పీటీసీ శైలజ హరినాథ్ అన్నారు. బుధవారం ఆమె మున్సిపాలిటీలో అత్వెల్లి, వివిధ వార్డులలో నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మోదీ, మల్కాజ్‌గిరిలో ఈటల రాజేందర్ సేవలు అవసరమని ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు నారెడ్డి వనితారెడ్డి, ప్రేందాస్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో..

మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని కోరుతూ మున్సిపాలిటీలోని ఐదో వార్డులో బీజేపీ నాయకులు బుధవారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, హామీలను వివరించారు. తెలంగాణ ఉద్యమకారుడు, మచ్చలేని నాయకుడు ఈటల రాజేందర్‌కు ఓటేయాలని కోరారు. ప్రచారంలో మధుసూదన్‌రెడ్డి, కిశోర్‌గౌడ్, శ్రీనివాస్ గుప్త, శ్రీనివాస్, ప్రభాక ర్‌గౌడ్ పాల్గొన్నారు.